# 20 ఏండ్లలో జరుగని అభివృద్ధిని ఐదేండ్లలో చేశా

- కాశివారిగూడెం, మామిడాల వద్ద బ్రిడ్జిలు నిర్మించాం
- డబ్బు కట్టలకు అమ్ముడు పోయిన నాయకుల మాటలు నమ్మకండి
- మరింత అభివృద్ధికి మరోసారి అవకాశం ఇవ్వండి
- బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- తిప్పర్తి మండలంలో ప్రచారం

తిప్పర్తి, నవంబర్ 23 : 20 ఏండ్లలో జరుగని అభివృద్ధిని ఐదేండ్లలోనే చేశానని, మళ్లీ ఆశీర్వాదిస్తే పూర్తి స్థాయిలో మండలాన్ని అభివృద్ధి చేస్తానని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిప్పర్తి, మర్రిగూడెం, గడ్డికొండారం, జంగారెడ్డిగూడెం, రామలింగాలగూడెం, కాశివారిగూడెం, దుప్పలపల్లి,కంకణాలపల్లి, తానేదార్‌పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. గతంలో కాశీవారిగూడెం , మామిడాల వద్ద బ్రిడ్జీలు లేకుంటే నిధులు మంజూరు చేయించి తానే పూర్తి చేయించనన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందన్నారు. రైతులు వ్యవసాయం చేయలేక వలసలు పోయేవారని, నేడు వ్యవసాయం పండుగ మారిందన్నారు. మండలంలోని డబ్బు కట్టలకు అమ్ముడు పోయిన నాయకుల మాటలు నమ్మకండి వారి స్వార్థం కోసం అమ్ముడు పోయారని విమర్శించారు. మూడో సారి ముఖ్యమంత్రిగా మళ్లీ కేసీఆర్ విజయం సాధించడం ఖాయమన్నారు. మళ్లీ రెండో సారి తిప్పర్తి మండలం నుంచి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన 20 మంది మైనార్టీ నాయకులు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు చకిలం అనిల్ కుమార్, మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, జీడిపల్లి వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఏనుగు వెంకట్‌రెడ్డి, కందుల లక్ష్మయ్య, కట్టా సూర్యప్రకాశ్‌రెడ్డి, తండు నర్సింహగౌడ్, వి.నాగేశ్వర్‌రావు, బైరగోని శ్రీనివాస్, సిరసవాడ సైదులు, జి.రామచంద్రు, దాసరి జానయ్య, రంజాన్, కరీం, బత్తిని పురుషోత్తం, ఇంద్రసేనారెడ్డి, కొన జానయ్య పాల్గొన్నారు.



తిప్పర్తి: రామలింగాలగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పక్కన మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్



తిప్పర్తిలో బీఆర్ఎస్ ప్రచారానికి హాజరైన ప్రజలు

## బీఆర్ఎస్‌లో చేరికలు

నల్లగొండ : కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్, యువజన విభాగం అధ్యక్షుడు దున్న కొండల్, ఆదిమల్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదిమల్ల నాగార్జున, ఆడెపు నాగార్జున గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు తీగల జాన్ శాస్త్రీ, పెరిక ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

- నల్లగొండ రూరల్: మండలంలోని దోమలపల్లి మాజీ సర్పంచ్ అమృతాసురేందర్‌తో పాటు ఆయన అనుచరులు సుమారు 50 మంది గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కంభంపాటి నర్సింహ, తంగెళ్ల నర్సిరెడ్డి, ఆల్లోజు గిరి, పోలె సురేందర్ రెడ్డి, మాదగోని శంకర్, కంభంపాటి గిరిబాబు, సైదులు, సుమంత్ , సాయి రెడ్డి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి ,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, నారబోయిన భిక్షం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమృతారెడ్డి, దోమపల్లి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన దోమలపల్లి మాజీ సర్పంచ్‌తో ఎమ్మెల్యే కంచర్ల

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, నవంబరు 23: నల్లగొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 6.30 నుంచి 8 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న విద్యుత్ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ లైన్ మరమ్మతుల కారణంగ కోర్టు ఏరియా, కలెక్టర్‌బంగ్లా, స్కాట్ హాల్, ప్రకాశంబజారు,రిజిస్ట్రేషన్ ఆఫీస్, మున్సిపాలిటి ఆఫీస్, ఆర్టీసీకాలనీ, శ్రీనివాసకాలనీ, బస్టాండ్, రాంనగర్, బీటీఎస్, మహిళాప్రాగణం, మిర్యాలగూడ రోడ్డు, శాంతినగర్, హైదర్‌ఖాన్‌గూడ, తదితరుల సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

## రేపు ఎన్‌జీ కళాశాలలో పీజీ అడ్మిషన్లకు స్పాట్ కౌన్సెలింగ్

రామగిరి, నవంబర్ 23 : నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల(ఎన్‌జీ)లో 2023-24 విద్యా సంవత్సరంలో వివిధ పీజీ కోర్సుల్లో మిగిలిన సీట్లకు ఈనెల 25న స్పాట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కామన్ పీజీ ఎంట్రెన్స్ టెస్ట్(సీపీ గెట్-2023) నిబంధనల ప్రకారం అడ్మిషన్లు భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఎమ్మెస్సీ కెమిస్ట్రిలో 13, జువాలజీలో 24, ఎంకామ్‌లో 35, ఎంఏ తెలుగులో 24, ఎంఏ ఎకానామిక్స్‌లో 43, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్‌లో 20సీట్లు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. ఈ స్పాట్‌లో అడ్మిషన్స్ పొందిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్స్ వర్తించవని వివరించారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : కంచర్ల కృష్ణారెడ్డి

నల్లగొండ, నవంబర్ 23: బీఆర్ఎస్‌తోనే నల్లగొండ అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు. తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామ శాఖ బీజేపీ మాజీ అధ్యక్షుడు నాతి కిశోర్, నాతి బాలకృష్ణ, నాతి సాయి కృపాకర్, విశ్వనాథుల కోటి, కత్తుల జానయ్య, జంజిరాల నర్సింహ గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కంచర్ల కృష్ణారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలోసర్పంచ్ ఎస్ కే మోయిజ్, జీడిపల్లి వెంకటరెడ్డి, లొడంగి గోవర్ధన్, మాతంగి జానయ్య, చిరంజీవి, నామ శ్రీను సాయిలు, ఉంగరాల సైదులు పాల్గొన్నారు.




పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ నాయకుడు కృష్ణారెడ్డి

## భూపాల్‌రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

నల్లగొండ రూరల్, నవంబర్ 23: బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మాజీ వైస్ ఎంపీపీ పెండెం అరుణ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాత్రమాద రాంరెడ్డి ఆధ్వర్యంలో గురువారం పెద్ద సూరారంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ గుండె కృష్ణయ్య, నాయకులు మార్త రాంబాబు, తంతనపల్లి కృష్ణయ్య, కె.లింగస్వామి, భీమయ్య, కరుణాకర్‌రెడ్డి, బుల్లెట్ రాజు,తంతనపల్లి మోహన్ పాల్గొన్నారు.



పెద్ద సూరారంలో ప్రచారం చేస్తున్న మాజీ వైస్ ఎంపీపీ అరుణ, రాంరెడ్డి




## ఈవీఎం కమిషనింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలి

- కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్



కమిషనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

నల్లగొండ, నవంబర్ 23 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషనింగ్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ పరిశీలించారు. ఈవీఎం, వీవీ ప్యాట్లను పోలింగ్‌కు సిద్ధం చేసే ప్రక్రియ ఆరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు గురువారం ప్రారంభించారు. దాంతో నల్లగొండలోని ఎన్‌జీ కళాశాల, నకిరేకల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈవీఎం కమిషనింగ్, బ్యాలెట్ యూనిట్‌లో బ్యాలెట్ పేపర్ లోడింగ్, అభ్యర్థుల సెట్టింగ్, వీవీ ప్యాట్‌లో సింబల్ లోడింగ్ సంబంధిత రిటర్నింగ్ అధికారులు నిర్వహించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ పరిశీలించారు. కార్యక్రమంలో నకిరేకల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, నల్లగొండ రిటర్నింగ్ అధికారి రవి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లాలోని ఓటర్లు తమ ఓటు హక్కును ఓటరు గైడ్‌ను బట్టి వినియోగించుకోవాలని కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్ సమాచార స్లిప్‌లను బీఎల్‌ఓల నుంచి పొందాలన్నారు. కేవలం ఓటర్ స్లిప్ మాత్రమే ఉంటే ఓటు వేయడానికి అనుమతించరని, ఓటు వేయడానికి ప్రభుత్వం గుర్తింపు కార్డుతో పాటు ఓటర్ సమాచార స్లిప్‌ను పోలింగ్ కేంద్రంలో చూపించి పోలింగ్ బూత్‌లోకి ప్రవేశించాలని తెలిపారు. ఈవీఎంలో ఓటు వేయాలనుకునే అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న నీలం రంగు బటన్ నొక్కితే చిన్న ఎర్ర బల్బు వెలిగి బీప్ శబ్దం వస్తుంది. అనంతరం వీవీ ప్యాట్ లో 7 సెకండ్ల వరకు స్లిప్ వస్తుంది. దీంతో ఓటింగ్ ప్రక్రియ పూర్తవు తుందన్నారు. ఇతర వివరాల కొరకు ఓటర్ గైడ్‌ను చదివి అవగాహన పొందాలన్నారు.

## ఆర్థిక సాయం

నల్లగొండ సిటీ, నవంబరు 23 : కనగల్ మండల కేంద్రానికి చెందిన నక్క లింగయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు.ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఉండడంతో జడ్పీటీసీ చిట్ల వెంకటేశం ద్వారా మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు దోమలపల్లి యాదయ్య,వార్డు సభ్యులు నక్క తిరుపతయ్య, స్థానిక నాయకులుకొంపల్లి వెంకన్న, చిట్ల శంకరయ్య ఉన్నారు.